# సెంటర్ సెన్సేషన్

రసరాజు

## చీరకట్టిన శృంగారం



బొం బాయి మహానగరంలో కాంతారావు కాలు పెట్టి సరిగ్గా వారం రోజులైంది.

అతి పెద్ద హోటల్లో అతని మకాం...

పగలంతా సిటీలో తిరిగి తిరిగి హోటల్‌కి చేరుకొనేసరికి రాత్రి పది... వచ్చీ రావటంతోనే ఫ్రిజ్ వాటర్‌తో గొంతు తడుపుకొని టీవీ ఆన్‌చేస్తాడు...కాస్త రిలాక్స్ అయ్యాక— అప్పుడు బాత్‌రూంలోకి అడుగుపెడతాడు.

ఆ తరువాత మందు...

ఆ మందు వెనక మగువ...

ఇదీ అతని నిత్యకృత్యం— బొంబాయిలో ఉన్నప్పుడు.

ఆ రోజు ఆదివారం—

కాంతారావు లేచేటప్పటికే ఉదయం తొమ్మిదైంది.

రీటా ఇంకా బెడ్‌మీద దొర్లుతూనే వుంది.

శనివారం రాత్రి తన దగ్గర కొచ్చిన రీటాను ఆదివారం సాయంత్రం వరకు హోటల్లో తనతోపాటే ఉండి పొమ్మన్నాడు కాంతారావు.

రీటా సరేనంది.

కాంతారావు బొంబాయి ఎప్పుడొచ్చినా— ఎక్కువగా రీటాతోనే గడుపుతుంటాడు.

రీటా ఎప్పుడూ ఏ ఆంక్షలూ పెట్టదు— తన విషయంలో. తనకు ఎలా కావాలో— ఆమె అలా ఒదిగిపోతుంది. ఆ ఒడుపూ ఆ పట్టూ— రీటాకు బాగా తెలుసు.

చార్లీ, లిల్లీ, బిందూ వీళ్ళంతా ఉన్నారు కాని— ఈ టెక్నిక్ వాళ్ళలో కనిపించదు.

"ఏయ్ రీటా... లే!..." కాంతారావు రీటాను లేపాడు. రీటాకు తెలుగుకొద్దిగా తెలుసు.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకొంటూ రీటా లేచింది. బెడ్‌కాఫీ ఆఫర్‌చేసాడు కాంతారావు.

రీటా నవ్వుతూ సిప్‌చేసింది.

"రీటా!..." అతను పిలిచాడు

ఆమె కాంతారావుకేసి లవ్లీగా చూసింది.

"ఈ రాత్రి ఫ్లయిట్‌కి హైదరాబాద్ వెళ్ళిపోతున్నాను... మళ్ళీ రెండునెలల వరకు బొంబాయి

## పెద్దలకు మాత్రమే

ఇప్పుడు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్న వాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకం నుంచి వేరైపోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు చదువుకోవడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ రెండవ పేజీ
చదువుతున్నారు

చూసే పనేలేదు...''

రీటా కాంతారావుకేసి అదోలా చూసింది. ఆ చూపులో ఏదో ఆకర్షణ...

''ఈరోజు సిటీకెళ్ళే పనిలేదు... డే అంతా నీతోటే... అందుకే ఉండిపొమ్మన్నా...''

రీటా అతన్ని ముద్దుపెట్టుకొంది. కాంతారావు బాత్‌రూంలోకి నడిచాడు.

మధ్యాహ్నం— ఒంటిగంట దాటింది. రీటా చల్లటి బీరు కాంతారావు నోటికందించింది.

అలా అందిస్తున్నప్పుడు— ఆమె అర్ధనగ్నంగా వుంది. అది కాంతారావు కోరిక!...

అలా కాంతారావుకి చాలా కోరికలున్నాయి. రీటా— అతని కోరికలన్నింటినీ తీర్చడానికి— ఆ పగటి పూట సిద్ధంగా వుంది.

''వడ్డించిన విస్తరిముందు కూర్చున్నావు... నీ ఇష్టం...'' అంది. రీటా ఇంగ్లీషులో— ఆ అర్థం వచ్చేలా..

ఆమె కేసి కాంతారావు కోరికే సేలా చూశాడు. బెల్ మ్రోగింది.

బాయ్ భోజనం తీసుకొచ్చాడు

ఎవరూ సరిగా తినలేదు... మూడుగంటలు దాటింది సమయం— కిటికీలోంచి చూస్తే— ఆకాశంలో అక్కడక్కడ మబ్బులు... కాస్త చల్లగాలి కూడా...

వాతావరణం అనుకూలంగా కనిపించింది.

అనుకొన్నట్లుగానే వానజల్లు కిటికీలోంచి గదిలోకొచ్చి పడుతోంది. రీటా వెళ్ళి కిటికీలు మూసింది

అలా వెళ్తున్నప్పుడు—

ఆ విరబోసుకొన్న రాగిరంగు కురుల్లోంచి ఏవో కొత్తకొత్త అందాలు... మళ్ళీ కిటికీ తలుపులు మూసివస్తున్నప్పుడు—

ఆ ఊగుతోన్న వక్షోజాల్లోంచి ఏదో పిలుపు... బొంగరంలాటి బొడ్డు....

కాంతారావు అన్నిటినీ గమనించాడు. రీటా ఎదురుగా వచ్చి కూర్చుంది...

ఆమె కళ్ళవంక చూశాడు.

ముక్కూ...

ముఖం...

చేతులూ...

కాళ్ళూ....

ఆమెలో అణువణువునూ నఖశిఖపర్యంతం చూపులతో చుట్టేసుకొన్నాడు కాంతారావు.

రీటా అతని ఒళ్ళో వాలిపోయింది. లిప్‌స్టిక్ పెదాలు అతన్ని గాఢంగా ముద్దుపెట్టుకొన్నాయి.

కాంతారావు ఆమెను ఒకటికి రెండుసార్లు కసితీరా ముద్దుపెట్టుకున్నాడు.

ముద్దూ ముద్దూ కలిసిపోవటంతో— హద్దులు కనిపించలేదు. అతని చేతులు ఆమెలో అణువణువునూ తడిమాయి. రీటా కూడా అందుకు క్షణక్షణం అతనికి సహకరిస్తూ వచ్చింది. గడియారంలో ఆరు—

ఫ్లయిట్‌కి బయల్దేరే టైమయ్యింది. కాంతారావు రెడీ అయ్యాడు.

రీటా మామూలుగా జీన్‌ఫాంటు, షర్టువేసుకొని డ్రెస్సింగ్ టేబిల్ ముందుకు నడిచింది.

కాంతారావు ఆమెకు డబ్బిస్తూ— లాస్ట్‌కిస్ అడిగాడు. ఒకటికాదు— రెండుకాదు!... రీటా అతన్ని ముద్దుల్లో ముంచి వదిలిపెట్టింది. ఇద్దరూ కలిసి లిఫ్ట్‌లోకొచ్చారు.

ఆరోజు ఫ్లైట్ లేట్... కాంతారావు హైదరాబాద్‌లో ఇంటికి చేరేసరికి రాత్రి మూడైంది.



మరో మూడుగంటలు రెస్ట్‌తీసుకొంటే ఆరుగంటలవుతుంది. సరిగ్గా ఏడుగంటలకి దిల్‌షుక్‌నగర్‌లో ఫంక్షన్‌కి ఎటెండ్ కావాలి. అందుకే ఎవ్వరితో ఏమీ మాట్లాడకుండా సరాసరి పడగ్గదిలోకి వెళ్ళిపోయాడు.

తెల్లారింది.

ఆరు—

కాంతారావు కళ్ళు నులుముకొంటూ పైకిలేచాడు.

ఎదురుగా సుజాత సుప్రభాత సుందరిలా వెలిగిపోతోంది. పాపిటకు మధ్యగా ముందుభాగంలో ఎర్రటి కుంకుమ— ఉదయిస్తున్న సూ



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**

ర్యబింబంలా వుంది.

అప్పటికే సుజాత— పూజామందిరంలో దీపారాధన కూడా పూర్తి చేసింది.

దగ్గరగా వచ్చి కాంతారావుకి నవ్వుతూ బ్రష్ అందించింది. కాంతారావు ఆమె బుగ్గమీద ఒకేఒక్క చిటికెసి బాత్‌రూంలోకి నడిచాడు. ఆరున్నరకల్లా కారు షెడ్లోంచి బయటికొచ్చి— గుమ్మం ముందు ఆగింది.

రాత్రి తొమ్మిది—

మేడపై గది—

సుజాత ఫ్రిజ్‌లోంచి స్వీట్ క్రీమ్‌తీసి కాంతారావు నోటికందించింది. అలా అందిస్తున్నప్పుడు ఆమెకేసి ఎన్నడూ లేనంత తదేక దృష్టితో కాంతారావు ఆమెను చూశాడు.

సుజాత— బొంబాయి రీటాలా అర్ధనగ్నంగా లేదు... శరీరంనిండా గుత్తంగా చీరచుట్టుకొని కుందనపు బొమ్మలా కనిపించింది. అది — అతని కోరిక కాదుగాని— ఎందుకో సుజాత అలా వుంటేనే బాగుందనిపించింది.

ఓ పక్క అందాల్ని దాచుకుంటూ చీరతో పూర్తిగా కప్పుకొన్న ఆమె శరీరంలోంచి ఏవో మన్మథసందేశాలు అతన్ని గిలిగింతలు పెట్టసాగాయి.

"ఏమిటి అలా చూస్తున్నారు.." సుజాత అడిగింది.

"దాచుకొన్నవి దోచుకోవటంలోనే సొగసుంది..." కాంతారావు ఆమె కాలి బొటనవ్రేలిని తన కాలిబొటన వ్రేలితో సుతారంగా నొక్కుతూ అన్నాడు.

సుజాత అతని మీసాల్ని మునివ్రేళ్ళతో సరిచేస్తూ "బొంబాయివెళ్ళి పదిరోజులైంది... రెండురోజులుగా నిద్రపట్టడంలేదు..." అంది కళ్ళతో నవ్వుతూ.

"నాకూ అంతే..." అన్నాడు కాంతారావు నాటకీయంగా.

గాలికి కిటికీ తలుపులు అటూ ఇటూ కొట్టుకొన్నాయి. ఆకాశం మెరుస్తోంది...

కిటికీలోంచి వర్షం జల్లులు జల్లులుగా వచ్చి గదిలో పడుతోంది. సుజాత కిటికీ తలుపులు వేయాలని లేచి వెళ్ళింది. అలా వెళ్తున్నప్పుడు— పిరుదుల్ని తాకే పొడవైన జడలోంచి ఎప్పుడూ చూడని ఏవో అందాలు... ఆ నల్లటి కురుల్లో తెల్లటి మల్లెలు...

సుజాత కిటికీ తలుపులు మూసేసి తనకు దగ్గరగా నడచివస్తోంది. అలా వస్తున్నప్పుడు— అడ్డుతొలగించుకొని— ఉరికి బయటపడాలన్న వక్షోజాల్లోంచి ఏవో మన్మథ సంకేతాలు....

సుజాత కాంతారావుకి ఎదురుగా వచ్చి మంచమ్మీద కూర్చుంది. చేతులు— రీటాలా బోసిగాలేవు.

గుత్తంగా గాజులు...

కళ్ళు—రీటాలా లేవు. నల్లని కాటుకతో మిలమిల్లాడుతున్నాయి. ముఖం— అలాలేదు! తీర్చిదిద్దిన ఎర్రటి కుంకుమతో సౌందర్యభరితంగా వుంది.

అన్నిటినీ నఖశిఖపర్యంతం గమనించాడు కాంతారావు. ఆ నిమిషంలో రీటా— కోరికను తీర్చే పరికరంగా కనిపించింది... మరి సుజాత! అలాకాదు! సాక్షాత్తూ శృంగార రసాధిదేవతగా సాక్షాత్కరించింది. ఆకాశాన్ని చీలుస్తూ జిగేల్‌మంటూ ఓ మెరుపు—

సుజాత ఒక్కసారిగా కాంతారావు ఒళ్ళోకొచ్చి ఒదిగిపోయింది. ఎందుకో సుజా— మజాగా కనిపించిందీరోజు.

సుజాత అతన్ని ముద్దుపెట్టుకొంది. రీటాలా లిప్‌స్టిక్ పెదాలతో కాదు— తాంబూలంతో పండిన ఎర్రటి పెదాలతో— అనురాగంతో

కాంతారావు ఆమెను గాఢంగా హత్తుకొన్నాడు. పదిరోజుల ఎడబాటుతో విరహాన్ని అనుభవించిన సుజాత— ఆ రాత్రి ప్రణయానికి భాష్యం రాసింది. ఎక్కడో, ఏదో రకంగా, ఇంతవరకు కోరిక తీర్చుకొంటున్న కాంతారావుకి— ఆ రాత్రి "చీరకట్టిన శృంగారం"లో ఉన్న సహజ సౌందర్యం ఏమిటో బోధపడింది.

-వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *